RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 28 ఆదివారం సంపుటి : 28 సంచిక : 180


2 లో

## గిద్దలూరు నగర పంచాయతీలో పగలే వెన్నెల

జర్నలిస్టులపై దాడులు... బెదిరింపులకు పాల్పడితే

# కఠిన చర్యలు

- సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అగ్ని న్యూస్,అమరావతి: జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ పై చంద్రబాబు,పవన్ కళ్యాణ్ స్పందించారు. జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసినా, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.అది పాలక పక్షమైన ప్రతి పక్షమైనా సరే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ఇకనుంచి జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేసినా శిక్షలు కఠిన తరం చేస్తామని జర్నలిస్టు సంఘాలకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# అక్రమ నిర్మాణాలపై కన్నెర్ర చేసిన కమిషనర్



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని ఆక్రమణలపై మున్సిపల్ కమిషనర్ కిరణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు గల అన్న క్యాంటీన్ సమీపంలోని ఆక్రమణలపై దృష్టి పెట్టారు.అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగింప చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ భూములను, ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఆక్రమణ తొలగింపులు ఆరంభము మాత్రమేనని ఇంకా అక్రమాలను తొలగింప చేస్తామని, ఆక్రమణదారులు వారాంతట వారే తొలగించుకుంటే మంచిదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు

# దోర్నాల విద్యార్థులు



2 లో

# కార్గిల్ అమర వీరులకు రుణపడి ఉండాలి

- ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్


2 లో

## రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు దోర్నాల విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల:పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను శనివారం నాడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు కె. అఖిల్, పి. వసంత్, బి.శరత్ కుమార్ (6.తరగతి) కె. కృష్ణవేణి బాయి, జి.రిషి , వి.అంజలి (7.తరగతి) షేక్. ఆసిఫా (8.వ.తరగతి) యం. విజయలక్ష్మి , ఎస్. మిరియం (9.వ.తరగతి)లు జిల్లా స్థాయిలో జరిగిన రోప్ జంప్ స్కిప్పింగ్ ( సైక్లింగ్, డబుల్ బౌన్స్ ) అండర్ 12 –14 విభాగ పోటీల్లో ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. వి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ నెలలో ఒంగోలు నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్కిప్పింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ పోటీలు ఈ నెల 28 వ తేదీన నంద్యాల్లోని ప్రథమానంది ఆలయం నందు రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బాల, బాలికలు పాల్గొంటారని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్, హెచ్ .రామా నాయక్ స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ యోగా మాస్టర్స్ ఎ. మహేష్ రెడ్డి , ప్రేమ్ చంద్ , ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కార్గిల్ అమర వీరులకు రుణపడి ఉండాలి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,అమరావతి: 25 సంవత్సరాల క్రితం కార్గిల్ లో వీరోచిత పోరాటం చేసి అమరులైన జవాన్లకు మనమంతా రుణపడి ఉండాలి అని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు.మంగళగిరి లోని కేఎల్ యూనివర్సిటీలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ ఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ తో పాటు ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీవీ రెడ్డి , అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలను అర్పించి వారి ఔన్నత్యాన్ని చాటుకున్న దేశ సేవకులను కొనియాడారు. దేశం కోసం అసువులు బాసిన వీరసైనికుల త్యాగాలు మరువరాదు అని మంత్రి తెలిపారు.

## మంత్రి కార్యక్రమం లో మార్కాపురం నాయకులు

మంత్రి సత్య కుమార్ మంగళగిరి లో పాల్గొన్న కార్యక్రమంలో మార్కాపురం ప్రాంతవాసులు జీ వీ రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.జీవీ రెడ్డి,ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ కు అతి దగ్గరగా ఉంటూ పశ్చిమ ప్రాంత సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయం. కేఎల్ యూనివర్సిటీ నందు భారతీయ జనతా యువమోర్చా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు ప్రముఖులతో పాటు జీవీ రెడ్డి, తంగిరాల అశోక్ రెడ్డి లు హాజరయ్యారు. జీవీ రెడ్డి స్వగ్రామం పెద్దారవీడు మండలంలోని గొబ్బూరు కాగా, తంగిరాల అశోక్ రెడ్డి స్వగ్రామం దోర్నాల మండలంలోని ఐనముక్కల.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గిద్దలూరు నగర పంచాయతీలో పగలే వెన్నెల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని రాచర్ల రోడ్డు మార్కెట్ యార్డ్ ఎదురుగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ప్రస్తుతం గిద్దలూరు నగర పంచాయతీ ఆదాయం కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ విధంగా పట్టపగలు వీధి దీపాలు వెలగడం వలన ప్రజాధనం వృధా అవుతుందని అధికారుల తీరుపై ప్రజల్లో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కు ఘన నివాళులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ బాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అసలు పేరు అవుల్ పకీర్ అబ్దుల్ జైనులబ్దీన్ కలాం ,ఆయన తమిళనాడులోని రామేశ్వరం లో 1931 అక్టోబర్ 15 న పుట్టారు.ఆయన పేద కుటుంబంలో జన్మించారు. వారి నాన్న జైనులుద్దీన్ చిన్న బోటుకు ఓనర్ గా ఉండి సంపాదించేవాడు. ఆ సంపాదన చదువుకు సరిపోక తాను కూడా ఇంటింటికి పేపర్ వేసి ఆ వచ్చిన డబ్బుతో బుక్స్ కొనేవారు. తిరుచినాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు. ఆయన భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో పనిచేశారు. భారతదేశపు మిస్సైల్ మెన్ గా పేరుగాంచారు. ఆయన శాస్త్రవేత్తగా చేసిన కృషికి ఏడు డాక్టరేట్లు వచ్చాయి. అంతేకాకుండా 1981లో పద్మభూషణ్, 1990లో పద్మ విభూషణ్, 1997లో భారతరత్న అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా పనిచేశారు. చివరగా ఆయన మేఘాలయ లోని షిల్లాంగ్ లో ఉపన్యసిస్తూ హార్ట్ ఎటాక్ తో 2015 జులై 27 తేదీన మరణించారు. అలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా చదువులో రాణించి మన దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థుల కు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ షుకూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పలకల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని రాయవరం గ్రామములో మండల ప్రాథమిక స్కూల్ లోని 124 మంది పిల్లలకు పలకలు, బలపాలను అయితా శ్రీనివాస రావు అండ్ సన్స్ వారి సహకారముతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమునకు సెక్రటరి లింగం పూర్ణచంద్రరావు, రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, ప్రెస్ రిపోర్టర్ వెల్లంపల్లి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు యం.వెంకట సుబ్బయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం కి ఘన నివాళులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని బిజెపి కార్యాలయంలో శనివారం మైనార్టీ నాయకులు భాష ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాష మాట్లాడుతూ అబ్దుల్ కలాం ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు. యువతకు మార్గనిర్దేశకుడు. జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు. భారత మాజీ ప్రథమ పౌరుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పి వి కృష్ణరావు ,రామకృష్ణ, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్యాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## అట్టి రాక్ వెల్ స్కూల్ కాబినెట్ ఓత్






అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం లోని రాక్ వెల్ స్కూల్ నందు స్టూడెంట్ కాబినెట్ ఓత్ సెర్మని నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానాలతో పాటు స్కూల్ కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా స్కూల్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు అందరు విద్య తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్కూల్ డైరెక్టర్లు వెన్నా నాగార్జున రెడ్డి, సింధుజ సుర , ప్రిన్సిపాల్ నవీన్, వివిధ రంగాలలో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాక్ వెల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లి దండ్రులు, స్కూల్ టీచర్స్, అడ్మిన్ స్టాఫ్ పాల్గొన్నారు.



## వీల్ చైర్ అందచేసిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని నల్ల బండ బజార్ 17వ వార్డులో పూర్తి అంగవైకల్యం తో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త షేక్ బాషా సతీమణి రమీజాబీ ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ పరామర్శించి వారికీ వీల్ చైర్ ను అందచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ రూ. 15 వేలు అంద చేస్తున్నామని, భవిష్యత్తులో తమ కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి , తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## భాష్యంలో తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని బాష్యం స్కూల్ లో శనివారం తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా అవగాహన సదస్సును భాష్యం ప్రకాశం జోన్ 2 ఈ ఓ పి కృష్ణగణేష్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ కే వి నాగ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్వక్రమంలో తల్లి దండ్రుల వద్ద పిల్లలు దీవెనలు తీసుకోవడం, విద్య ప్రాముఖ్యతను వివరించుట, ముఖాముఖి కార్యక్రమం, తల్లిదండ్రులకు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలను అలరించాయి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు  పాల్గొన్నారు.

## వ్యక్తి వికాసం ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యం



అగ్ని న్యూస్,మార్కాపురం: వ్యక్తి తనకు తానుగా ఎదిగినప్పుడే సమాజం ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని తద్వారా భవిష్యత్తు తరాలు స్వేచ్ఛగా జీవనం సాగించడం సాధ్యమవుతుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ఎం రాధాకృష్ణ అన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థుల కొరకు వ్యక్తిత్వ వికాసం పై జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం కోసం నిరంతరం శ్రమించాలని, చేసే చిన్న పనిలో ప్రత్యేకతను ప్రదర్శిస్తూ జీవితాన్ని పలువురికి ఆదర్శంగా ఉంచేలా నడుచుకోవాలని అదే సార్థకత అని తెలిపారు. కళాశాల సాక్ ఆధ్యర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రాపంచిక  జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఎవరికి ఏ విధమైన ప్రతిభ ఉందో తెలుసుకుని వాటిని మెరుగు పరుచుకునే దిశగా శిక్షణను పొందడం ద్వారా విజయం సాధించడం సుసాధ్యం అని పేర్కొన్నారు.విద్యార్థులకు పాఠ్యాంశాలను గుర్తుపెట్టుకునే సులభమైన విధానాలు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడం, సమయపాలన, పరీక్షలలో ప్రతిభ కనబరచడం, సమాజంలో ఆడపిల్లలు మెలిగే విధానాల గురించి శిక్షణను ఎం రాధాకృష్ణ విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్  శ్రీధర్ కుమార్, సాక్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, తెలుగు ఉపన్యాసకులు డి వినోద్, కామర్స్ విభాగాధిపతి పి. బాబు, ఉపన్యాసకులు ఓ ఏడుకొండలు, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు పి. మురళి పాల్గొన్నారు.



## విద్యార్థులు మొక్కలపై మమకారం పెంచుకోవాలి

### - యం ఈ ఓ లు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: శిక్షా సప్తాహ విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు శనివారం పర్యావరణ దినోత్సవం  అన్ని పాఠశాలల్లో నిర్వహించటం జరిగిందని  మండల విద్యాశాఖాధికారి  ఆంజనేయులు  తెలిపారు. మండలంలోని యం పి పి ఎస్ గంగపాలెం పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అనీ , మనం చెట్లను కాపాడితే అవే మనల్ని కన్న తల్లిలా కాపాడుతాయన్నారు. వాతావరణం లో పెను మార్పులు , ఉష్ణోగ్రతలు పెరిగి , నదీ జలాలు , భూగర్భ జలాలు అడుగంటి పోవటానికి చెట్లు పెంచక పోగా ఉన్న వాటిని నరికి వేయటమే కారణమన్నారు.ప్రతీ పాఠశాలలో కూడా ఉన్నంతలో మొక్కలు  పెంచటం వలన అందంగా ఆహ్లాదంగా వుండటమే గాక వేడి తీవ్రత తగ్గించిన వాళ్లవుతారని అన్నారు.ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించి , పర్యావరణ హితమైన చెట్ల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఉపాధ్యాయులు తల్లి దండ్రులను  ఎకో క్లబ్ లలో భాగస్వామ్యులను చేసి అవగాహన కల్పించి పుట్టిన రోజులు, పండగ రోజుల్లో వారిచే మొక్కలు నాటించటం మంచి పరిణామమన్నారు.ప్రతీ ఒక్కరూ తల్లి పేరిట మొక్క నాటి మాతృ భూమికి సేవచేయటం హర్షణీయమనీ , ఆ మొక్కను కాపాడుట విద్యార్థి కర్తవ్యం గా చేయటం శుభపరిణామం అన్నారు. యం ఇ ఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ చెప్పటం కంటే చేసి చూపటం మంచిదనీ విద్యార్థులకు మొక్కలు నాటామని చెప్పటమే గాక వారితో కలసి ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం  కావటం వలన కొంతైనా పర్యావరణాన్ని కాపాడు కోగలుగుతామని అన్నారు. ఎకో క్లబ్ లు 20 నుంచి 50 మంది విద్యార్థులతో  పి ఎస్ లలో 3 -5 యు పి లలో 5-8, హెచ్ ఎస్ లలో 8-9 తంగతుల వారు సభ్యులుగా వుంటారన్నారు.మండలంలో అన్ని పాఠశాలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు , వారిని మార్గ నిర్దేశకత్వంతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను , సహకరిచింన తల్లిదండ్రుల కమిటీ సభ్యులను  యం ఇ ఓ లు అభినందించారు. వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో  హెచ్ఎం మంత్రూనాయక్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఉపాధ్యాయులతో  కలసి సుమారు 200 కు పైగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి ఉపాధ్యాయులు విన్సెంట్ పోలయ్య ,విద్యార్థుల తల్లులు,సిఆర్ యం టీ లు శ్రీను ,కోటి, దుర్గ ఎల్లయ్య పాల్గొన్నారు.

## పర్యావరణ  రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు  శనివారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు పర్యావరణాన్ని పరిరక్షించండి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ , టిడిపి మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి  అతిథులుగా హాజరై మొక్కలు నాటారు.  పాఠశాలలో 50 మొక్కల వరకు నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.ఎర్రయ్య  తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి తెలిపారు. గ్రామంలో పర్యావరణ రక్షణ కోసం అందరూ పాటుపడాలని టిడిపి మండల  శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏవి నారాయణ, ఏ కవిత,ఎస్  నిర్మల, పి సీతమ్మ,గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది మహేశ్వర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి, టిడిపి నాయకులు నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జానపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలి



అగ్ని న్యూస్,పొదిలి: మున్సిపల్ పరిధిలోని కాటూరివారిపాలెం గ్రామంలో నూతనంగా కంచర్ల వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్మించిన భారత్ పెట్రోల్ బంక్ ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల అభిమానాన్ని చూరగొనాలని, ఖచ్చితమైన కొలతలతో నాణ్యమైన పెట్రోల్,డీజల్ అందించాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు కాటూరి నారాయణ ప్రతాప్, నారాయణరావు, స్వర్ణగీత, కాటూరి శ్రీను, పొపురి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే తనయుడు కందుల విఘ్నేష్

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడదాం






అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఎన్ ఈ పి 20204 సం అవుతున్న సందర్భంగా శిక్ష సప్త కార్యక్రమంలో భాగంగా 6 వ రోజు మండలంలోని రాజంపల్లి కేంద్రీయ విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ , పిఈటి. నాగేశ్వరావు, ఉపాధ్యాయులు మంహవీర్ సింగ్, నాగేశ్వరరావు, సంజయ్, డా.పి బి డి వి ప్రసాద్, జయ రామిరెడ్డి, సుందరి, శైలేంద్ర మీనా,రమేష్ శ్వేత మీన, స్వాతి, ప్రియాంక పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లి దండ్రులను విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ అభినందించారు.



# చిన్నారికి ప్రాణ బిక్ష పెట్టండి



అగ్ని న్యూస్,కంభం: మండలంలోని కందులాపురం గ్రామానికి చెందిన మూడు నెలల చిన్నారి అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుంది. చిన్నారికి ఆర్థిక సహాయం అందించి ఊపిరి పోయాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు.కందులాపురం గ్రామానికి చెందిన దంపతులకు మూడు నెలల క్రితం ఓ చిన్నారి పుట్టింది. చిన్నారికి కిడ్నీ,లివర్, హార్ట్, బ్రెయిన్ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. స్థానికంగా వైద్యం చేయించిన చిన్నారికి ఆరోగ్యం కుదుట పడలేదు. తల్లితండ్రులు వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. వైద్యానికి 8 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. ఇప్పటివరకు తల్లిదండ్రులు 4 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసి పాపకు వైద్యం అందించారు.మరో 4 లక్షల రూపాయలు అవసరం కావడంతో ఏమి చేయాలో తల్లిదండ్రులు అర్థం కాక చిన్నారిని బ్రతికించు కోవాలని ఆశతో దాతలను వేడుకుంటున్నారు. ఎవరైనా చిన్నారికి ఊపిరి పోసేందుకు ఆర్య సంధ్య 6505383585 ఫోన్ పే నెంబర్ కు తోచినంత సహాయం అందించి చిన్నారిని రక్షించాలంటూ చిన్నారి తల్లి వేడుకుంటుంది.

# ఏకేయు ఉప కులపతి ని కలిసిన బట్టు విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: ఆంధ్రకేసరి యూనివర్సిటీ నూతన ఉప కులపతి గా ప్రొఫెసర్.డీ.వీ. ఆర్ మూర్తి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను దోర్నాల బట్టు విద్యా సంస్థల అధి నేత బట్టు రమణా రెడ్డి, వారి కుమారుడు బట్టు రిత్విక్ రెడ్డి లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలోని ఆయన ఛాంబర్లో కలిసి బి.ఇ.డి కళాశాల గురించి చర్చించడం జరిగినది .ఈ సందర్భంగా ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు.






## పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం.. నెట్టింట తీవ్ర చర్చ

అగ్ని న్యూస్,అమరావతి: క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఒట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్‌తో దారుణంగా ఈ దుస్తులు ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యర్ అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు.కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ ,ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై ఇండియా ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## ఆవు దూడ ను ఢీ కొట్టిన బస్సు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఒక ఆవు దూడకి గుర్తు తెలియని బస్సు తగిలి కాలు బోను విరిగిపోయింది. డాక్టర్స్ వచ్చి కాలు తీసేయాలి,యజమాని ఉండాలి అని చెప్పారు. బీజేపీ నాయకులు కృష్ణారావు దూడ పరిస్థితి పట్ల విచారం వ్యక్తం చేశారు. రోడ్ల మీద ఉండే గోవుల కోసం పురపాలక సంఘం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.




# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి



అగ్ని న్యూస్,అమరావతి: రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్  ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు వై.రాజేంద్ర ప్రసాద్ , కార్యదర్శి పగడాల రమేష్, పలువురు రాష్ట్ర బాధ్యులు మంత్రి అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, శిశు సంక్షేమ శాఖ మంత్రి సుధారాణి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిబివి.స్వామి,  ఫరూఖ్ వివిధ శాఖల మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా మంత్రులకు గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీలకు జరిగిన అన్యాయాన్ని వివరించి, సర్పంచుల విధులు, నిధుల కు తగు న్యాయం చేయాల్సింది గా మనవి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీల నిధులు ప్రక్కదోవ పట్టించారని, గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయన్నారు.

**- మంత్రులను కోరిన రాష్ట్ర సర్పంచుల సంఘం**

## ప్రజలకు అందుబాటులో లేని కొమరోలు సర్పంచ్ జీతాలు చెల్లించాలని

# కార్మికుల ధర్నా

అగ్ని న్యూస్, కొమరోలు :రాజకీయం ద్వారా కొమరోలు పంచాయతీ  ప్రజలకు సేవ చేయటం కోసం ఓటు అనే ఆయుధంతో సర్పంచిగా కొమరోలు పంచాయతీ కిదండు శశికళ ను  ఎన్నుకోవడం జరిగింది. స్థానికంగా వారు పంచాయతీ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో కాంట్రాక్టు పద్ధతిలో ఏడు మంది పారిశుద్ధ్య కార్మికులు, 9 మంది స్వచ్ఛ భారత్ కార్మికులకు గత 32 నెలలుగా జీతాలు అందలేదు.దీనితో వారి కుటుంబ పోషణ చాలా కష్టతరంగా ఉందని జులై నెలలో పది రోజులు శాంతియుతంగా ధర్నా చేశారు.ధర్నాకు స్పందించిన జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని సర్పంచ్ ని ఆదేశించినప్పటికీ ఇంతవరకు వారికి ఎటువంటి జీతాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ భారత్ కార్మికులు సిపిఎం పార్టీకి చెందిన అంజమ్మ, రామయ్య, ఆవులయ్య లతో కలిసి, కొమరోలు సర్పంచ్ దండు శశికళ పై చర్యలు తీసుకోవాలని మండలవిస్తరణ అధికారికి వ్రాతపూర్వకంగా అర్జీ ఇవ్వడం గమనార్హం.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)